# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 19, జూన్ 2024 — పేజీలు: 04




# నిషేధిత గుట్కా ప్యాకెట్లు పట్టివేత







**తొర్రూర్ ఎస్సై కూచిపూడి జగదీష్..**

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 18:

పట్టణ కేంద్రంలో నిషేధిత ఉత్పత్తులైన పొగాకు, ఆర్ఆర్ అంబర్ ఏ వన్, తంబాకు జరద తదితర వాటిని విక్రయిస్తున్న వివిధ షాపులను మంగళవారం స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ సెకండ్ ఎస్ఐ రాంజీ నాయక్, పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా రెండు లక్షల 50 వేల రూపాయల విలువగల నిషేధిత ఉత్పత్తులు లభించడంతో వాటిని ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పగించినట్లు మిగతా 2లో..





# మడిపల్లిలో తీవ్ర విషాదం

- పసి కందుపై పిచ్చికుక్క దాడి
- చికిత్స పొందుతూ మృతి

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 18:

మండల కేంద్రంలోని మడిపల్లిలో దారుణం జరిగింది. ఇంటి ముందు పడుకోబెట్టిన 42రోజుల పసికందు(బాబు)పై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. తీవ్ర గాయాలపాలైన పసికందును ఆసుపత్రికి తరలించారు. చికిత్స మిగతా 2లో..

# విధుల్లోనే యథేచ్ఛగా మద్యం సేవిస్తున్న రవాణా శాఖ కార్యాలయ ఉద్యోగి



- బీర్ బాటిల్ పక్కన పెట్టుకొని విధుల నిర్వహణ
- ఇటీవల కార్యాలయంలో ఏసీబీ దాడులు జరిగినా మారని సదరు ఉద్యోగి తీరు..

మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 18:

జిల్లాలో ప్రజలకు సేవలందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు బార్లుగా మారిపోతున్నాయి. ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ప్రాంతీయ ఉద్యోగుల తీరు ఆడిందే ఆట.పాడిందే పాటగా తయారైంది. వాళ్ల ఏం చేసినా చెల్లుతుందన్న చందంగా మిగతా 2లో..

## మడిపల్లిలో తీవ్ర విషాదం

(మొదటిపేజీ తరువాయి..)

పొందుతూ ఆ చిన్నారి బాబు మృతి చెందారు. ఈ దయనీయమైన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపల్లి గ్రామంలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

మడిపల్లికి చెందిన రేణుకకు నెల్లికుదురు మండలం చెట్ల ముప్పారం గ్రామానికి చెందిన దర్శనం వెంకన్నతో వివాహమైంది. ప్రసవం కోసం రేణుక తల్లిగారిల్లు మడిపల్లికి వచ్చింది. 42 రోజుల క్రితం ప్రసవించిన రేణుక మగ శిశువుకు జన్మనిచ్చింది. సోమవారం ఉదయం 8 గంటలకు రేణుక, ఆమె తల్లి వెంకటమ్మ బయట ఇంటిపనుల్లో నిమగ్నమయ్యారు. ఈ సమయం లో ఓ పిచ్చికుక్క ఇంట్లోకి చొరబడింది. మంచంలో నిద్రిస్తున్న శిశువు తలపై తీవ్రంగా గాయపర్చింది. ఆ పసికందు ఏడుపు శబ్దం విని వారిద్దరు ఇంట్లోకి వెళ్లి చూడగా పసికందు తీవ్రగాయాలతో కనిపించాడు. వెంటనే తొర్రూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో 108లో వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. అల్లారుముద్దుగా చూసుకుంటున్న బిడ్డను కుక్క వచ్చి బలితీసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.



## నిషేధిత గుట్కా ప్యాకెట్లు పట్టివేత

(మొదటిపేజీ తరువాయి..)

తెలిపారు. అనంతరం ఎస్సై జగదీష్ మాట్లాడుతూ పై అధికారుల ఉత్తర్వుల మేరకు తనిఖీ చేయగా ఈ తనిఖీలో వివిధ వ్యాపారాలు నిర్వహిస్తున్న గోపారపు నిరంజన్ తండ్రి పేరు సత్యనారాయణ, గుగులోతు ఓంకార్ తండ్రి పేరు పున్మాజీ, ఈగ రాధాకృష్ణ తండ్రి పేరు రవీందర్ లు నిషేధిత ఉత్పత్తులు విక్రయిస్తున్నట్లుగా గుర్తించినట్లు తెలిపారు. అంతేకాకుండా నిషేధిత ఉత్పత్తులను విక్రయిస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదని వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విధుల్లోనే యదేచ్ఛగా మద్యం సేవిస్తున్న రవాణా శాఖ ఉద్యోగి

(మొదటిపేజీ తరువాయి..)

పరిస్థితి దాపురించింది. ఆఫీసులో పని భారంతో ఎవరైనా ఒత్తిడికి గురైతే కాస్త చిల్ అయ్యేందుకు ఏం చేస్తారు. టీ లేదా కాఫీ తాగి రిలాక్స్ అవుతారు. కానీ, మహబూబాబాద్ రవాణాశాఖ కార్యాలయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఎందుకంటే అక్కడి ఉద్యోగులు డ్యూటీలో చిల్ అయ్యేందుకు ఏకంగా బీరు బాటిళ్లు టేబుళ్లపై పెట్టుకుని తాగుతూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే, అందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా..ఆ చిత్రం చూసిన ప్రజలు ఆఫీసులో ఇదేం పని సామీ అంటూ కామెంట్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే అధికారుల తీరు వివాదాస్పదం అయింది. ఇటీవల కాలంలో రవాణా శాఖ కార్యాలయంలో ఏసిబి దాడులు జరిగినా ఉద్యోగి తీరు కూడా మారడం లేదు...ఈ విషయంలో ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి సదరు అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని సామాన్య ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- ప్రభుత్వ స్థలాలలో ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు నిర్మించాలి
- అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలి
- ప్రజా సమస్యలపై నియోజకవర్గ అధికారులతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ సమీక్ష

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 18:

కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయ డానికి ప్రతి శాఖ అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలని, ఎమ్మెల్యే శ్రీ గణేష్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గంలోని ఎమ్మెల్యే శ్రీ గణేష్ పార్టీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ సమీక్ష సమావేశాని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పిడి గోపాల్ తో కలిసి, రెవెన్యూ శాఖ, పోలీస్, విద్యుత్తు, హెల్త్ శాఖ అధికారులతో, ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... నాలుగో వార్డులోని సుబ్బారావు నగర్ లో ప్రభుత్వ నిధులతో బోర్ వేల్ ప్రారంభం చేశామని, 5వ వార్డులోని త్రిమూర్తి కాలనీలలో కల్వర్టు పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అందుబాటులో ఉండి, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు మహిళా సాధికారత భవనాలు, మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ కోసం ప్రభుత్వ స్థలం గుర్తించి వాటికి కేటాయించాలని, అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడంలో ఎలాంటి వివక్షత లేకుండా చూడాలని ఆదేశించారు. బస్తీ దావఖానలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అన్ని సదుపాయాలు ఉండే విధంగా ఏర్పాట్లు చేసి ఎవరికి ఎలాంటి ఇబ్బంది పడకుండా చూడాలని తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను శాలువా బొకేలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. దేశ రక్షణలో ఆర్మీ జవాన్ల సేవలు చిరస్మరణీయమని, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి గోపాలకృష్ణమూర్తి, బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, కారానా ఇన్స్పెక్టర్ రామకృష్ణ, తిరుమలగిరి ఎమ్మార్వో అశోక్, సికింద్రాబాద్, మారేడ్ పల్లి తహసిల్దార్లు, డాక్టర్లు రాజకుమారి, విశాల్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, తేజ్ పాల్, వెంకటేశ్వర్లు, సదానంద గౌడ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితులకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



నేటి ఫోకస్ న్యూస్, మెదక్ ప్రతినిధి/జూన్ 18:

మెదక్ లో ఇటీవల జరిగిన సంఘటన రెండు వర్గాల ఘర్షణలు చోటు చేసుకువడం బాధాకరం మని బిఆర్ఎస్ నాయకులు కంఠ రెడ్డి తిరుపతి రెడ్డి, మామిడ్ల ఆంజనేయులు మధుసూదన్ రావు, మాణిక్ రెడ్డి ఆవేదన చెందారు. మంగళవారం రోజున అల్లరి ముకల చేతిలో గాయపడ్డ వారు అరుణ్ రాజ్ ముదిరాజ్, బొంబాయి అరిఫ్ హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన లో మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం బాధాకరమని అన్నారు. అందరం సమన్వయం పాటించాలని ఘర్షణల వల్లన యువకులు బలి కావద్దని వారు అన్నారు. పోలీసు శాఖ అనుమానిత వ్యక్తులను వదిలిపెట్టవద్దని కోరారు. 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరగలేవని వారన్నారు. కొందరి స్వార్థం కోసం రెచ్చగొట్టే ప్రసంగాలకు యువకులు బలి కావద్దని యువకులను కోరారు. మెదక్ పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో కొనసాగలనీ వారు సూచించారు.



# 'ప్రయివేటు'లో అధిక ఫీజు వసూళ్ళని నియంత్రించాలి

- టియస్ వివిన్ జెఏసి నాయకులు పంతం విజయేందర్

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 18:



పట్టణ కేంద్రం లోని ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి నిరుద్యోగ జె ఏ సి రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్, అన్నారు. పట్టణ కేంద్రం లో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశం లో వారు మాట్లాడుతూ విద్యను వ్యాపారంగా మలుచుకొని కొన్ని ప్రయివేట్ పాఠశాలలను యజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారాన్ని మోపుతూ పాఠ్య పుస్తకాలు ,టై బెల్టులు పేరుతో వేలాది రూపాయల దండుకుంటున్నారు. అందుకే తక్షణమే అధిక ఫీజు వసూళ్ల ను విద్యాశాఖ అధికారులు నియంత్రించాలని కోరారు. లేని పక్షంలో మా సంఘాల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ముందు ధర్నాకార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు శ్రీనివాస్, ప్రావీన, కీర్తన తదితరులు పాల్గొన్నారు.



## దండు మారెమ్మ దేవాలయం కమాన్‌కు మరమ్మతులు

- కమాన్‌కు ఇరువైపులా ఉండే విద్యుత్ మెయిన్ వైర్లను మార్చాలి
- తెలుగు రాష్ట్రాల అంబేద్కర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పిడి గోపాల్ డిమాండ్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-జూన్ 18:**

కంటోన్మెంట్ నియోజకవర్గం మూడవ వార్డు బాలంరాయిలోని దండు మారెమ్మ దేవాలయ కమాన్ గతంలో భారీ వాహనాలకు కొంత భాగం దెబ్బతిన్న కమాన్ కు, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలుగు రాష్ట్రాల అంబేద్కర్ మార్కెట్ కమిటీ అసోసియేషన్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ సహకారంతో మరమ్మతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముప్పిడి గోపాల్ మాట్లాడుతూ... భారీ వాహనాలతో దెబ్బతిన్న కమాన్ కు మరమ్మతులు చేయిస్తున్నామని, త్వరలో ఆషాడం బోనాలు ఉన్నాయి కాబట్టి, కమాన్ కు ఇరువైపులా ఉండే మెయిన్ ఎలక్ట్రికల్ వైర్లను కమాన్ కు దూరంగా ఉండేటట్లు విద్యుత్ శాఖ అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఫోకస్ రిపోర్టర్ స్థానిక విద్యుత్తు ఏఈ హర్షిత రెడ్డిని విద్యుత్ వైర్ల గురించి అడగగా, పై అధికారులతో మాట్లాడి మార్చుటకు కృషి చేస్తామని తెలిపారు.ం

## ప్రభుత్వ పాఠశాలలో అకస్మిక తనిఖీ చేసిన మిర్యాలగూడ ఎమ్మెల్యే

**నేటి ఫోకస్ న్యూస్, వేములపల్లి-జూన్ 18:**

మంగళవారం వేములపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలాలను, ప్రభుత్వ వసతి గృహాలలో అకస్మిక పర్యటన చేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల వసతులను,మధ్యాహ్న భోజన సదుపాయాలు, టీచర్స్ రిజిస్టర్ పరిశీలించి విధులలో నిర్లక్ష్యం ఉంటే వెంటనే వారిని తొలగిస్తామని సూచనలు చేశారు.అలాగే ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులతో మాట్లాడి అక్కడి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు, సదుపాయాలు సరిగాలేని చోట సంబంధిత అధికారులతో మాట్లాడి వారిపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పిస్తూ వారికి నాణ్యమైన విద్యను అందిస్తే వారు ప్రభుత్వ పాఠశాలల పై మొగ్గు చూపుతారని అన్నారు. అధికారులకు, ఉపాధ్యాయులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలకు మేము అకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్ఈఓ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.







# పెండింగ్ లో ఉన్న కల్వర్టు పనులు త్వరగా పూర్తి చేయాలి

- ప్రభుత్వ నిధులతో బోర్ వేల్ పనులు ప్రారంభం
- సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 18:**

కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ తెలిపారు. మంగళవారం నాడు 4వ వార్డు పికెట్ సుబ్బారావు నగర్ లో ప్రభుత్వ నిధులతో మంజూరైన పవర్ బోర్ వేల్ ను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రారంభించారు. మహీంద్రా హిల్స్ త్రిమూర్తి కాలనీలలోని కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న పనులను అధికారులతో కలిసి శ్రీ గణేష్ పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వ నాయకులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా, కాలయాపన చేశారని అన్నారు. సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి మధుకర్, డి.బి దేవేందర్, బద్రీనాథ్ యాదవ్, తేజ్ పాల్, వెంకటేష్, సదానంద గౌడ్, సంతోష్ యాదవ్, వెంకటేశ్వర్లు, సంజీవ్, సత్యనారాయణ, వినోద్, స్థానిక బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.



## జులై 7న వరంగల్‌లో మాదిగల ఆత్మ గౌరవ కవాతు

- విజయవంతం చేయండి: చిలక నాగరాజ్ మాదిగ (ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు)

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు జూన్ 18:**

మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాల సందర్భంగా జూలై 7న వరంగల్ లో మాదిగల ఆత్మగౌరకవాతును నిర్వహించడం జరుగుతుంది.మంగళవారం నాడు జానకిపురంలో సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలక నాగరాజ్ మాదిగ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ మాట్లాడుతూ మండలంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ కమిటీలు మండల కమిటీలు నిర్వహించు వరంగల్ లో మాదిగల ఆత్మగౌరవ గ్రామ గ్రామాన కమిటీలు సన్నాహక సమావేశాలు నిర్వహించుట జరుగుతున్నది. యువకులు విద్యార్థులు డ్రెస్ కోడ్ కలిగి ఈ కవాతును విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎఫ్ నాయకులు తాళ్లూరి ప్రకాష్,గద్దల ఉపేందర్,కోట దినేష్, కర్లకుంట దాసు,చిలక రేవంత్,కోట గోపి, కోట నాగబాబు, కోట లోకేష్, పెరబత్తిని పవన్ కళ్యాణ్, చిలక వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలకు తగిన వసతులు కల్పించాలి

- బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ లో మహిళలకు తగిన వసతులు కల్పించాలని బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము అన్నారు. మంగళవారం డిపో మేనేజర్ వేణుగోపాల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి బస్టాండ్లలో మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం శోచనీయమని విమర్శించారు. వనపర్తి ఆర్టీసీ డిపోకు చాలా విలువైన స్థలం ఉందని అట్టి స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించి ఆదాయం వస్తున్నప్పటికీ కనీసం ఆ డబ్బులతోనైనా బస్టాండ్ లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఆర్టీసీ బస్టాండ్ లలో వసతులు కల్పించడంతో పాటు రవాణాకు సరిపోయే బస్సులు కేటాయించాలని లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కుమారస్వామి అధికార ప్రతినిధి పెద్దిరాజు పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్ సాగర్ పట్టణ ఉపాధ్యక్షులు పి ఎం రాము గోవిందు అనిల్ కుమార్ గౌడ్ జ్ఞానేశ్వర్ జంగాల గుట్ట శివ ఓం ప్రకాష్ చారి రాజనగరం రవి నాగవరం తండా శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.









# వనపర్తి ఎప్పటికీ నా గుండెల్లో ఉంటుంది

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి జిల్లా ఎల్లప్పుడూ తన గుండెల్లో ఉంటుందని బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ భావోద్వేగంతో అన్నారు.ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేసే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని, అలాంటి అవకాశం తనకు రావడం, వనపర్తి జిల్లా ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు చాలా గొప్పగా భావిస్తున్నానని అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి జిల్లా ఉన్నతాధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొని కలెక్టర్ దంపతులను ఘనంగా సన్మాని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారిగా ప్రతి ఒక్కరూ ప్రజలకు అత్యున్నత స్థాయి సేవలు అందించాలని సూచించారు. ప్రతి అధికారి నిత్యం ఎంత మందికి సేవ చేసాం.. ఇంకా ఎంత మందికి చేయాలనే సంకల్పం కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజా సేవ చేసే అవకాశం పొందిన మనం ఎక్కడి నుంచి వచ్చాము, ఇంకా గమ్యాన్ని చేరుకునేందుకు ఎంత దూరం ప్రయాణించాలనే విషయాల్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తికి మనం తప్ప అతన్ని ఆదుకోవడానికి ఎవరూ లేరు అని భావించి సేవ చేయాలన్నారు. ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేసే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని, అలాంటి అవకాశం తనకు వచ్చినందుకు ఎంతో గొప్పగా భావిస్తున్నాన్నారు. జిల్లా కలెక్టర్ గా వనపర్తికి వచ్చిన తర్వాత పరిపాలనలో ఇక్కడి అధికారులు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. వనపర్తి జిల్లా ప్రజలకు సేవ భాగ్యం దక్కినందుకు చాలా గొప్పగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో తాను ఎక్కడ ఉన్నా వనపర్తి జిల్లా తన గుండెల్లో ఉంటుందని కంట తడి పెట్టుకున్నారు. అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు, తమ సిబ్బందితో కలిసి కలెక్టర్ దంపతులకు పూల బొకేలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, అదనపు ఎస్పీ రామదాసు, జడ్పీ సీఈఓ యాదయ్య, టీజీఓ అధ్యక్షులు సురేష్, టీఎన్జీఓ అధ్యక్షులు అశోక్, ట్రెసా అధ్యక్షులు మల్లిఖార్జున,అన్ని జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో గంజాయి, మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నేటి ఫోకస్ న్యూస్, వేములపల్లి-జూన్ 18:**
తెలంగాణ రాష్ట్రంలో యువత పెడదారిన పట్టి గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలతో వారి జీవితాలు నాశనం చేసుకోవడమే కాకుండా మహిళలపై అఘాయిత్యాలు పెరగడం, అమాయక ప్రజలపై దాడులు జరుగుతూ ఉండడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో గంజాయి అనే పేరు వినపడకుండా ఉండాలని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో వేములపల్లి మండల వ్యాప్తంగా మైనర్ బాలురు గంజాయికి అలవాటు పడి తన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ప్రభుత్వ ఆదేశాలతో నైనా పోలీస్ శాఖ వారు మండలంలోని గ్రామాలలో నిగాను పటిష్టం చేసి ఇలాంటి మాదకదవ్యాలను అందిస్తున్నటువంటి వారిని కని పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పూరి సురేష్ శెట్టికి ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**
వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త డాక్టర్ పూరి సురేష్ శెట్టి వనపర్తి వర్తక సంఘం నాయకులు మంగళవారం తన నివాసంలో ఘన సన్మానం చేశారు. వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంతో తన పనితీరును గుర్తించి ఇటీవల ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు ఆయనకు డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. ఈ మేరకు వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ ఉపాధ్యక్షులు దోమ శివకుమార్ కోశాధికారి ఎలిశెట్టి వెంకటేష్ కొండ కిషోర్ తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.







# చట్టాలపై భయం ఉంటేనే వేధింపులకు కళ్లెం వేయగలం

- బాధిత కుటుంబానికి న్యాయం చెయ్యాలి
- ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని అమలు చేయాలని ప్రజాసంఘాల డిమాండ్
- సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

**ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ జూన్ 18:**
మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా వారికి మాత్రం రక్షణ లేకుండాపోతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని అమలు చేయాలని, సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, ఐద్వా మండల కార్యదర్శి వి. కరుణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పెద్దపల్లి జిల్లాలో 6 సంవత్సరాల బాలికపై. అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్యాండిల్ రాలే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో రైస్ మిల్లు డ్రైవర్ బలరాం తల్లితో పాటు నిద్రిస్తున్న ఆరేళ్ల పాలికను ఎత్తుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడి హతమార్చాడు. ఆ మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం మహిళలపై, బాలికలపై లైంగిక దాడులు పెరుగుతున్నాయని, చట్టాలపై భయం ఉంటేనే వేధింపులకు కళ్లెం వేయగలమని అశ్లీల సైట్లు, వీడియోలతో యువత చెడు అలవాట్లకు పాల్పడుతున్నారని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్పందించి ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తిక్, ఐద్వా మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సుగుణ, సీఐటీయూ నాయకులు పి.శంకర్, సతీష్, అనిత, మౌనిక, కవిత, దీప్తి, రాజు, మల్లేష్, మాధవి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి రూ.5వేలు వితరణ

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, పెద్ద వంగర-జూన్ 18:**
ఇటీవలే మృతి చెందిన దుర్సుజు చంద్రయ్య గారి కుంటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలను ఆర్థిక సాయం అందించిన కాన్వాయి గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

